GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- ఫిబ్రవరి 15-2024 పేజీలు : 2

రైతులపై పోలీసులు
మరోసారి బాష్పవాయువు

టి మీడియా, ఫిబ్రవరి 14,చండీగఢ్: ఢిల్లీ చలో నిరసన కార్యక్రమంలో భాగంగా దేశ రాజధాని శివారులో ఉన్న రైతులపై పోలీసులు మరోసారి బాష్పవాయువు ప్రయోగం జరిగింది. రెండోరోజు శంభు సరిహద్దులో బుధవారం ఉదయం ఈ ఘటన జరిగినట్లు రైతులు తెలిపారు. హరియాణా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారని పేర్కొన్నారు మరోవైపు నిరసనకారులపై బాష్పవాయువు ప్రయోగించేందుకు వాడే డ్రోన్లు పంజాబ్ భూభాగంలోకి రావడంపై ఆ రాష్ట్ర అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు పటియాలా డిప్యూటీ కమిషనర్ షౌకత్ అహ్మద్.. అంబాలా డీసీకి లేఖ రాశారు. శంభు సరిహద్దుల్లో డ్రోన్లు తమ భూభాగంలోకి రావొద్దని తేల్చి చెప్పారు. ప్రస్తుతానికైతే డ్రోన్ల కదలికలు ఆగిపోయాయని అహ్మద్ బుధవారం వెల్లడించారు.

ఎలా వస్తారో చూస్తా..
మరో పదేళ్లు నేనే సీఎం..

-సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

టీ మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్: పదేళ్లు అధికారంలో ఉంటా.. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే.. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తైన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సీఎంగా మరో పదేళ్లు ఉంటానంటూ పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని.. అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకంటూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ కి ధైర్యం లేదని.. కానీ నల్గొండ పోయి మాట్లాడుతున్నారంటూ కౌంటర్ ఇచ్చారు.. పాలిచ్చే బర్రెని కాదని దున్నపోతును తెచ్చుకున్నారని కేసిఆర్ అంటున్నారు.. నిన్న అసెంబ్లీలో అటెండర్ రేసు గుర్రం వచ్చిందని చెప్పాడంటూ కౌంటర్ ఇచ్చారు. చచ్చిన పామును చంపే అలవాటు తమకు లేదన్నారు. 10 ఏళ్ల క్రిందట కేసిఆర్ పెట్టిన సంతకాలు ఇప్పుడు గుదిబండగా మారాయని.. అడ్డా మీద కొట్లడటం కాదు చట్ట సభలోకి రావాలంటూ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్స్ కు రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో గంజాయిని మాట వినిపించకుడదని.. గంజాయిపై ఉక్కుపాదం మోపాలంటూ పిలుపునిచ్చారు. డిసెంబర్ 7న ఇదే వేదికలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధి సమక్షంలో ప్రమాణం చేసినపుడు ఎంత ఆనందం కలిగిందో.. నియామక పత్రాలు అందిస్తుంటే.. అంతకంటే ఎక్కువ ఆనందంగా ఉందంటూ వ్యాఖ్యానించారు. తమకు కుటుంబం అంటే తెలంగాణ ప్రజలని.. పరీక్షలు రాసి ఎదురుచూసి నిరాశకు గురైన వారికి అండగా ఉండాలని కాంగ్రెస్ భావించిందన్నారు. 2014 లో రాష్ట్రం వచ్చాక నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు వస్తాయని భావించారని.. అలా రాలేదనన్నారు. గత ప్రభుత్వం వారి కుటుంబం గురించే ఆలోచించిందని.. న్యాయస్థానాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించే అవగాహన గత ప్రభుత్వ పెద్దలకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అందరి సమస్యలపై దృష్టి పెట్టామని.. అందరికీ తాను అండగా ఉంటానని.. ఎలాంటి సమస్యా రానియ్యనంటూ పేర్కొన్నారు. స్టాఫ్ నర్స్, సింగరేణి ఉద్యోగులకు నియామక పత్రాలు ఇచ్చాం.. నేడు కానిస్టేబుల్ నియామకాల పత్రాలు ఇస్తున్నాం.. నిరుద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రాజ్యసభకు ముగ్గురు
వైసీపీ అభ్యర్థుల నామినేషన్..
-ఒకరికి రూ.475 కోట్ల ఆస్తులు!

టీ మీడియా, ఫిబ్రవరి 14, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మూడు స్థానాలు ఖాళీ అయితే.. మూడింటికి వైసీపీ తరపున అభ్యర్థులు నామినేషన్ వేశారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డి ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేశారు. ఇక టీడీపీ నుంచి ఎవరూ పోటీలో నిల్చోకపోవడంతో ఈ ముగ్గురి ఎన్నిక ఇక లాంఛనమే. రాజ్యసభ రేసులో నిలబడే ఒక్కో అభ్యర్థికి 44 ఓట్లు కావాలి. కానీ టీడీపీకి అంత బలం లేదు. అందుకే రాజ్యసభ బరిలో అభ్యర్థిని నిలిపేందుకు టీడీపీ ఆసక్తి చూపడం లేదు. గతంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు మంత్రదండం పనిచేసి.. టీడీపీ అనూహ్య విజయం సాధించింది. కానీ.. ఇప్పుడు పరిస్థితి అంత అనుకూలంగా లేదని, 24 మంది క్రాస్ ఓటింగ్ చేసే ఛాన్స్ లేదని పార్టీ భావిస్తోంది. అందుకే.. ఈసారికి రాజ్యసభ ఎన్నికల వైపు చూడనే వద్దని భావిస్తున్నారు టీడీపీ అధినేత. సో.. మూడు పెద్ద కుర్చీలు వైసీపీ ఖాతాలోకే వెళ్లనున్నాయి. అయితే వైసీపీ తరుఫున ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల సందర్భంగా ఎన్నికల సంఘానికి సమర్పించిన వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డిల జీవిత విశేషాలు ఆస్తుల వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. వీరిలో ఇద్దరికి భారీగా ఆస్తులు ఉండగా.. ఒకరికి మాత్రం భారీగా ఆస్తులు లేవు. ఈ ముగ్గురు నామినేషన్‌తోపాటు, ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లలో వారు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ముగ్గురు అభ్యర్థుల ప్రొఫైల్స్

వైవీ సుబ్బారెడ్డి.

వైయస్ రాజశేఖర్‌రెడ్డికి తోడల్లుడు. సొంతూరు ప్రకాశం జిల్లా మేదరమెట్ల. వైయస్ జగన్‌కు కుడి భుజంగా పేరుంది. 2014లో ఒంగోలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. రెండు సార్లు తిరుమల తిరుపతి దేవస్తానం ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో పార్టీ వ్యవహారాలను చక్కబెడుతున్న వైవీ సుబ్బారెడ్డిని పెద్దల సభకు ఎంపిక చేసింది వైసీపీ హైకమాండ్.

వైవీ సుబ్బారెడ్డి, ఆయన సతీమణి కలిపి స్థిర, చరాస్తులు మొత్తం రూ.118 కోట్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వైవీ సుబ్బారెడ్డి పేరుతో రూ.33.39 కోట్లు, ఆయన భార్య పేరిట రూ.3.67 కోట్లు చరాస్తులు ఉన్నాయి. ఇక వాహనా విషయానికి వస్తే బీవైడీ కారు విలువ రూ.24 లక్షలు, బీవైడీ ఏటీటీ రూ.35.81 లక్షలు, లెక్సస్ కారు రూ.1.07 కోట్లు, ఇన్నోవా క్రిస్టా, హోండా మొబిలో, డస్టర్ కార్లున్నాయి. స్థిరాస్తి విషయానికి వస్తే.. వైవీతో పాటు ఆయన భార్య పేరుతో రూ.81.11 కోట్ల విలువై స్థిరాస్తులున్నాయి. జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే-ఎంపీ కాలనీలో 500 చదరపు గజాల్లో 4,500 చదరపు అడుగుల ఇల్లు ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం దీని మార్కెట్ విలువ రూ.3.40 కోట్లుగా చూపించారు. వైవీ దగ్గర రూ.48.28 లక్షలు.. ఆయన భార్య వద్ద రూ.1.95 కోట్ల విలువైన బంగారు ఆభరణాలున్నాయి. వైవీకి అప్పులు రూ.29.9 కోట్లు ఉన్నట్లు వెల్లడించారు. వైవీ సుబ్బారెడ్డిపై ఈడీ, సీబీఐ కేసులున్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద 2011లో ఈడీ పెట్టిన కేసు, 2011లో ఐపీసీ 120-బి, అవినీతి నిరోధక చట్టం సెక్షన్-9 కింద సీబీఐ నమోదు చేసిన మరో కేసు ఉంది. 2014లో ప్రకాశం జిల్లా పొదిలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మొత్తంగా సుబ్బారెడ్డిపై 3 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

గొల్ల బాబూరావు..

గ్రూప్-1 స్థాయి అధికారి. ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో డిగ్రీ, జబల్‌పూర్‌లో ఎంఏ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 2009లో కాంగ్రెస్‌లో చేరారు. 2011లో జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పాయకరావుపేట ఎమ్మెల్యేగా మూడోసారి గెలిచిన గొల్ల బాబూరావును తొలిసారిగా రాజ్యసభ అభ్యర్థిగా ఖరారు చేసింది వైసీపీ.

బాబూరావు కు మొత్తం చరాస్తి విలువ రూ.4.19 కోట్లు. స్థిరాస్తి విలువ రూ.5.75 కోట్లుగా అఫిడవిట్ ద్వారా వెల్లడించారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం దోసపాడులో రెండు వేర్వేరు సర్వే నెంబర్లలో కలిపి 1.94 ఎకరాల భూమి. గవరవరంలో 209 చదరపు గజాల ఖాళీ స్థలం, తంగెళ్లమూడిలో 1114 చ.గ. స్థలాలు ఉన్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలో 2,180 ఎస్ఎఫ్‌టీ ఇల్లు, అమలాపురం పరిధిలోని కమనగరువు గ్రామంలో 1,900 చదరపు అడుగుల ఇల్లు, కొవ్వలి గ్రామంలో 1,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరో ఇల్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక వాహనాల విషయానికి వస్తే.. రెండు కార్లు, ప్రత్యేకించి ఆయన పేరు మీద హోండా స్కూటర్ మాత్రమే ఉన్నట్లు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

మేడా రఘునాథ్‌రెడ్డి

రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సోదరుడైన మేడా రఘునాథరెడ్డి. ఆయన పదో తరగతి తర్వాత ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరి, మధ్యలోనే ఆపేశారు. వ్యాపారంలో దిట్ట అయినప్పటికీ రాజకీయాలకు పూర్తిగా కొత్త రఘునాథ్ రెడ్డి. సీఎం వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితుడు. గతంలో జగన్ ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు రాజ్యసభ ఛాన్స్ దక్కించుకుంటున్నారు. రఘునాథరెడ్డి, ఆయన ఇద్దరు కుమారులతో కలిపి రూ.475 కోట్ల స్థిర, చరాస్తులున్నట్లు వెల్లడించారు. ఇందులో ఆయన ఒక్కడి పేరిటే రూ.385 కోట్లు. ఆయన కుమారుల పేరిట రూ.82 కోట్ల అప్పులున్నాయి. రఘునాథరెడ్డి పేరిట ఒక్క కారు కూడా లేకపోవడం విశేషం.

రఘునాథరెడ్డి పేరుతో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేగూరు, షాబాద్‌లో, కడప జిల్లాలో మొత్తం 34 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ఇళ్లస్థలాలున్నట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పలు కాంట్రాక్టులు చేస్తున్నారు రఘునాథరెడ్డి. బెంగళూరు, హైదరాబాద్‌తోపాటు కడపలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేస్తున్నారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులూ పెండింగ్‌లో లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. మొత్తంగా చూసుకుంటే.. ఇటు తెలంగాణలో.. అటు ఏపీలో రాజ్యసభకు పోటీ లేకుండానే ఎన్నికయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

కాలిఫోర్నియాలో పిల్లలతో సహా
భారతీయ కుటుంబం మృతి..

టీ మీడియా, ఫిబ్రవరి 14, కేరళ : అమెరికా కాలిఫోర్నియాలో దారుణం చోటు చేసుకుంది. భారతీయ దంపతులు, తమ ఇద్దరు పిల్లలతో కలిసి మరణించారు. మరణించిన వ్యక్తుల్ని ఆనంద్ సుజిత్ హెన్రీ, 42, అతని భార్య అలిస్ ప్రియాంక, 40, వారి 4 సంవత్సరాల కవల పిల్లలు నోహ్, నీతాన్‌లుగా గుర్తించారు. ఈ ఘటనను హత్య-ఆత్మహత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. మరణించిన వ్యక్తులపై తుపాకీ గాయాలు కనిపించాయి. ఇంట్లో ఎవరూ ఫోన్ తీయకపోవడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. భారతీయ-అమెరికన్ జంట ఆనంద్, ఆలిస్ బాత్రూమ్‌లో తుపాకీ గాయాలతో చనిపోయారు. కవల పిల్లలు బెడ్‌రూమ్‌లో మరణించి ఉన్నట్లు గుర్తించారు. వారి మరణానికి ఇంకా స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. ఇంట్లోకి ఎవరూ కూడా బలవంతంగా ప్రవేశించిన ఆనవాళ్లు కనిపించలేదని, తాము కిటికీ ద్వారా ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత నలుగురు మరణించి ఉన్నట్లు కనుగొన్నామని పోలీసులు వెల్లడించారు. బాత్‌రూమ్‌లో 9 ఎంఎం పిస్టల్, లోడెడ్ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ జంట 2020లో 2.1 మిలియన్ డాలర్లతో విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేశారు. కేరళకు చెందిన ఈ కుటుంబం గత 9 ఏళ్లుగా అమెరికాలో నివసిస్తోంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన ఆనంద్, సీనియర్ అనలిస్ట్ అయిన ఆలిస్ రెండేళ్ల క్రితం న్యూజెర్సీ నుంచి శాన్ మాటియో కౌంటీకి మకాం మార్చారు. 2016 డిసెంబర్‌లో ఆనంద్ విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు కోర్టు రికార్డులు సూచిస్తున్నాయి, అయితే విచారణ పూర్తి కాలేదు.

పేపర్ లీకుల నిరోధక బిల్లుకు
రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్

టీ మీడియా, ఫిబ్రవరి 14,ఢిల్లీ: జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షలలో పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. ఫిబ్రవరి 5వ తేదీన ఇందుకు సంబంధించిన 'పబ్లిక్ పరీక్షల అక్రమ మార్గాల నిరోధక బిల్లు-2024' పేరుతో బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టగా.. ఈ బిల్లుకు లోక్‌సభ, రాజ్యసభలు ఆమోదం తెలిపాయి. నిన్న (మంగళవారం) రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాగా.. దీంతో ఆ బిల్లుకు ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇవే ఇక, ప్రభుత్వ ప్రవేశ పరీక్షలన్నింటిలో అక్రమాలను అరికట్టడం, అవకతవకలపై దర్యాప్తు చేయడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వం నిర్వహించే పరీక్షల్లో పారదర్శకత, విశ్వసనీయత తీసుకువచ్చే ఉద్దేశంతో బిల్లును కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలుపగా.. అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా కేంద్ర సర్కార్ నిర్ణయించిన తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుంది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఏదైనా పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు ఓపెన్ చేసిన గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు కోటి రూపాయల వరకు జరిమానా విధించే ఛాన్స్ ఉంటుంది.

పెద్దల సభకు రేణుక చౌదరి, అనిల్ కుమార్

కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం..

టీ మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్: తెలంగాణ నుంచి కాంగ్రెస్ తరపున రాజ్యసభకు వెళ్లబోయే ఇద్దరు అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ పేర్లను కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసింది. యూత్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కొడుకు అనిల్ కుమార్ యాదవ్‌కు ఈ జాబితాలో చోటు దక్కడం విశేషం. కాంగ్రెస్‌కు దక్కబోయే రెండు రాజ్యసభ సీట్ల కోసం ఒకటి ఏఐసీసీకి చెందిన నేతలకు, మరొకటి రాష్ట్ర నేతకు ఇవ్వాలని కాంగ్రెస్ భావించినట్టు వార్తలు వినిపించాయి. కానీ అనూహ్యంగా ఇద్దరు తెలంగాణ నేతలనే పెద్దల సభకు పంపింది కాంగ్రెస్. వారిలో రేణుకా చౌదరి రాజ్యసభ రేసులో ఉన్నప్పటికీ.. ఎవరూ ఊహించని విధంగా అంజన్ కుమార్ యాదవ్ కొడుకు అనిల్ కుమార్ యాదవ్ పేరును ఖరారు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది కాంగ్రెస్. రేపు వీరిద్దరూ నామినేషన్ వేయనున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. అయితే యూత్ కాంగ్రెస్‌లో యాక్టివ్‌గా ఉండే అనిల్ కుమార్ యాదవ్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ఏకంగా రాజ్యసభకు వెళ్లే అవకాశం కల్పించింది. ఆయన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ 2004, 2009లో సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ తరపున ఇద్దరు అభ్యర్థులు ఖరారు కావడంతో.. ఇక బీఆర్ఎస్ తరపున రేసులో ఉండే ఆ ఒక్కరు ఎవరనే అంశంపై ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్ తరపున రాజ్యసభ సభ్యుడిగా వద్దిరాజు రవిచంద్రకు మరోసారి అవకాశం కల్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆయనకు రాజ్యసభ ఎంపీగా కేవలం రెండేళ్లు మాత్రమే అవకాశం దక్కింది. దీంతో ఆయనకు మరోసారి ఛాన్స్ ఇస్తారనే టాక్ వినిపిస్తోంది. బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడం ఆయనకు కలిసొచ్చే అంశమని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

సీఎంను అగౌరవపరిచేలా మాట్లాడుతున్నారు..
-బీఆర్ఎస్ నేతలపై రేవంత్ రెడ్డి మండిపాటు

టి మీడియా, ఫిబ్రవరి14, హైదరాబాద్: సీఎంను అగౌరవపరిచేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతున్నారంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ నేతలు పదేపదే భాష గురించి మాట్లాడుతున్నారని.. మాజీ సీఎం నిన్న నల్గొండలో మాట్లాడిన భాషపై చర్చిద్దామా? అని ప్రశ్నించారు. ఒక సీఎంను పట్టుకుని పీకనీకి పోయారా అని అంటారా? అంటూ మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు మొన్నటి ఎన్నికల్లో మీ ప్యాంటు పీకేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణ సమాజం పట్ల, రైతుల పట్ల గౌరవం ఉంటే ప్రధాన ప్రతిపక్షం మేడిగడ్డకు వచ్చేదన్నారు. కాళేశ్వరంపై, నదీ జలాలపై చర్చకు తాము సిద్ధమన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి వస్తే ప్రాజెక్ట్‌లపై ఎంత సేపైన చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు సీఎం. మేడిగడ్డ కుంగిపోతే.. అందులో నీళ్లు నింపడానికి అవకాశం ఉంటదా? కడియం శ్రీహరి, హరీష్ లకే పెత్తనం ఇస్తాం.. నీళ్లు నింపి చూపించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాళేశ్వరంపై కూడా మేం చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.

సీఎం ప్రజావాణిని వినడం లేదు..
ఢిల్లీవాణినే వింటున్నారు

- ఎమ్మెల్సీ కవిత

టీ మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్ : ఆరు గ్యారెంటీల అమలుకు ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయలేదని, బడ్జెట్‌లో మొత్తం ఆత్మస్తుతి, పరనిందలే ఉన్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజావాణిని వినడం లేదు..ఢిల్లీవాణినే వింటున్నారు. ప్రజావాణికి ఒక్క రోజే హాజరైన సీఎం వారానికి 2 సార్లు ఢిల్లీకి పయనమవుతున్నారని ఎద్దేశా చేశారు. పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ? అని ప్రశ్నించారు. 2024-25 మధ్యంతర బడ్జెట్ పై బుధవారం శాసన మండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడారు. కౌన్సిల్ ప్రతిష్టను, గౌరవ మర్యాదలను భంగపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము సభను స్తంభింపజేసినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆ వ్యాఖ్యలు ఎందుకు చేశారో ముఖ్యమంత్రి చెప్పాలని కోరారు.

డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక విభాగం

- మంత్రి పొన్నం ప్రభాకర్

టీ మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్ : రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక విభాగం పనిచేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్బీ స్టేడియంలో కానిస్టేబుళ్ల కు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది ఉద్యమించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేస్తుందని చెప్పారు. కానిస్టేబుల్స్ మాత్రమే కాదు మిగతా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామని చెప్పారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు

ఇది ప్రజా ప్రభుత్వం..

-నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడొద్దు.

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తైన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో రేవంత్ ప్రభుత్వం నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో 15వేలకు పైగా పోలీసులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ మనమే వస్తామని.. ఎవరూ అధైర్యపడొద్దని నల్గొండ సభలో అన్నారు కేసీఆర్. అయితే దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉంటా! ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే! అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అంటూ పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకంటూ ఎద్దేవా చేశారు.

ఆర్బీఐ కీలక నిర్ణయం.. ఇంక నుంచి ఓటీపీ విధానం బంద్



టీ మీడియా, ఫిబ్రవరి 14,ఢిల్లీ: స్మార్ట్ ఫోన్ల ద్వారా డిజిటల్ లావాదేవీల ధృవీకరణ కోసం చాలకాలంగా వినియోగంలో ఉన్న ఓటీపీ విధానం మరుగున పడనుందా?.. ఓటీపీ స్థానంలో మరో సరికొత్త టెక్నాలజీ అందుబాటులోకి రానుందా? ఇందుకోసం కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ కసరత్తు సిద్ధం చేస్తోందా?.. అంటే ఔననే సమాధానమిస్తున్నాయి రిపోర్టులు. డిజిటల్ చెల్లింపుల ధృవీకరణకు ఓటీపీలు ఉపయోగపడుతున్నప్పటికీ మోసగాళ్లకు అవకాశంగా మారుతున్నాయి. దీంతో ఈ విధానానికి చెక్ పెట్టాలని కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ భావిస్తోంది. డిజిటల్ చెల్లింపుల కోసం ఓటీపీల స్థానంలో అథెంటికేషన్ యాప్‌లు, బయోమెట్రిక్ సెన్సార్‌లను అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. డిజిటల్ చెల్లింపులను మరింత భద్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ దిశగా ఆర్బీఐ అడుగులు వేస్తోంది. ఈ నూతన విధానం ద్వారా సిమ్ స్వాపింగ్, ఎలక్ట్రానిక్ డివైజ్‌లపై హ్యాకర్ల గురిపెట్టకుండా నిరోధించడమే లక్ష్యంగా ఆర్బీఐ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తే డిజిటల్ చెల్లింపులు మరింత భద్రంగా ఉంటాయని భావిస్తోంది. సెక్యూరిటీని మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యంగా ఎక్స్ (గతంలో ట్విటర్) వంటి పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ఇప్పటికే ఎస్ఎంఎస్ ఆధారిత వేరిఫికేషన్ నుంచి అథెంటికేషన్ యాప్‌లకు మారాయి. దీంతో యూపీఐ చెల్లింపుల విషయంలో కూడా ఇలాంటి భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆర్బీఐ యోచిస్తోంది.

తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీ..

టీ మీడియా, ఫిబ్రవరి 14,హైదరాబాద్ : తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది. గతమూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న, సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థాన చలనం కల్పిస్తున్నది.

ఆర్కే వన్ ఏ లో సమ్మక్క, సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

- మందమర్రి జిఎం ఏ. మనోహర్

టీ మీడియా, ఫిబ్రవరి 14, రామకృష్ణాపూర్ : ఆర్కెపి ఆర్ కే 1ఏ గని సమీపంలో గల సమ్మక్క, సారలమ్మ ల జాతర ను ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు జిఎం ఆధ్వర్యంలో జరిపించడం కోసం సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. బుధవారం ఆర్కే వన్ ఎ గని సమీపంలోని పోచమ్మ గుడి వద్ద బోనాలు పోచమ్మ తల్లికి ముందుగా పూజలు నిర్వహించడం జరిగింది.ఎప్పటిలాగే సింగరేణి కార్మికుల కుటుంబాలు, ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని సింగరేణి యాజమాన్యం కోరుతుంది.జాతరలో ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా నీళ్ల సౌకర్యం, కరెంటు సౌకర్యం, రోడ్లను సమకూర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, ఆర్కెపీ ఓసి ఏజెంట్ ఎం. గోవిందరావు, ఆర్కే వన్ ఏ మేనేజర్ బి.జయంత్ కుమార్, ఎం.కార్తీక్, యూనియన్ నాయకులు, భక్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర హైడ్రామా

టి మీడియా, ఫిబ్రవరి14, హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర హైడ్రామా నడిచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బారికేడ్లు పెట్టి పోలీసులు అడ్డుకున్నారు. లోపల అసెంబ్లీలో నిలువరించడం, బయట నిలువరించడం ఏంటంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ నిరసనకు దిగారు. కంచెలు తొలగిస్తామని, అసెంబ్లీ దగ్గర కంచెలు ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతకుముందు సీఎం రేవంత్, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్ చేశారు. అయితే కడియం శ్రీహరి తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్తున్నారు

రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

టీ మీడియా, ఫిబ్రవరి 14, రామగుండం: రామగుండం పోలీస్ కమిషనర్‌గా బుధవారం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. రామగుండంలోని కమిషనరేట్ భవనానికి వచ్చిన ఆయనకు కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి సీపీ గౌరవ వందనం స్వీకరించారు.

నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఓ నిండు ప్రాణం తీసింది..

-చావు బతుకుల మధ్య మరో వ్యక్తి

టీ మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్:నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఓ నిండు ప్రాణం తీసింది. మరో వ్యక్తిని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడేలా చేసింది. ప్రమాదం జరిగిన తర్వాత కారు డ్రైవర్ కారును వదిలి పారిపోయాడు. అయితే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని వెతికి మరీ పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు..ఎల్బీ నగర్‌లో జరిగింది ఈ దారుణంఎల్బీనగర్‌లో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు యూ టర్న్ చేస్తుండగా రాంగ్ రూట్‌లో వెళ్తున్న బైక్ ఒక్కసారిగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు చార్మినార్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ సాదిక్ అలీగా, గాయపడిన వ్యక్తి నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఎస్ ఖాజావలీ మొహినుద్దీన్‌గా గుర్తించారు. సాదిక్ అలీ ఘటనా స్థలంలో ప్రాణాలు కోల్పోగా, మొహినుద్దీన్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సీఐ సాధిక్ అలీ, ఎస్సై మొహినుద్దీన్ మలక్‌పేట్‌లోని ప్రభుత్వ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. సీఐ సాధిక్ అలీ రెండు రోజుల క్రితం చార్మినార్ ఎక్సైజ్ కార్యాలయం నుంచి మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి బదిలీ అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విధుల్లో చేరేందుకు సిద్ధమయ్యారు. అయితే ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన ఓ ఫంక్షన్‌కి వెళ్లి మలక్‌పేట్‌లోని క్వార్టర్స్‌కు వెళుతుండడగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.ప్రమాదం జరిగిన తర్వాత కారులో ఉన్న డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్పాట్ చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సాదిక్ అలీ ప్రాణాలు కోల్పోయారని వైద్యులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ కారుపై స్పీడ్ డ్రైవింగ్ చేసినట్లు పెండింగ్ చలానాలు ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు అల్వాల్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రస్తుతం కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిపై హిట్ అండ్ రన్ కేసుతో పాటు రాష్ అండ్ నెగ్లిజెన్స్ డ్రైవింగ్ కింద కేసు నమోదు చేశారు.ఎక్సైజ్ సీఐ మహమ్మద్ సాదిక్ అలీ అకాల మరణం పట్ల ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సాదిక్ అలీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

విద్య మందిర్ లో అక్షరాభ్యాసం

టీ మీడియా, ఫిబ్రవరి 14, గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ లో శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా బుధవారం మాఘ శుద్ధ పంచమి సరస్వతి మాత జన్మదిన సందర్భంగా అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. దాదాపు 35 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యక్షులు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్ పాల్గొని పిల్లలకు అక్షరభ్యాసం నిర్వహించి గాయత్రీ యజ్ఞంలో పాల్గొని వారు మాట్లాడుతూ మాఘశుద్ధ పంచమి వసంత పంచమి రోజు అక్షరభ్యాసం జరుపుకోవడం అనాదిగా వస్తున్నదని ఈరోజు పిల్లలకు అక్షరభ్యాసం చేయిస్తే పిల్లలు ఉన్నత విద్యావంతులవుతారని వారిలో సర్వాంగీన వికాసం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో విద్యాపీఠం ఆధ్వర్యంలో దాదాపు 200 పాఠశాలలు నడుస్తున్నాయని శిక్షణ పొందిన నైపుణ్యత కలిగిన ఉత్తమ ఆచార్యులచే విద్యాబోధన జరుగుతుందని సాంస్కృతి సాంప్రదాయాలను దేశభక్తిని పెంపొందిస్తూ అన్ని రంగాల్లో పిల్లలకు వికాసం జరిగేలా విద్యను అందిస్తామని పాఠశాలకు మళ్ళీ పూర్వవైభవం తీసుకువచ్చేలా అందరూ పిల్లలను చేర్పించాలని సూచించారు. అక్షర స్వీకారం స్వీకరించిన పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గంధం రవీందర్, విద్యాపీఠం జిల్లా సహకార దర్శి గోటికార్ శ్రీనివాస్, రాచమల్ల జనార్దన్, విజయగిరి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, ఈసంపల్లి వెంకన్న ,వేపూరి రామన్న, సాధులక్ష్మి నర్సయ్య, జంగా అనిల్ లతో పాటు, మాతాజీలు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఒకదేశం, ఒకే ఎన్నిక'ను వ్యతిరేకిస్తూ తీర్మానం

- ప్రవేశపెట్టిన స్టాలిన్ ప్రభుత్వం

టీ మీడియా, ఫిబ్రవరి 14, చెన్నై : వివాదాస్పద ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ ప్రభుత్వం బుధవారం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అలాగే తాజా జనగణన ఆధారంగా డీ లిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర అసెంబ్లీలో స్టాలిన్ మాట్లాడుతూ.. ఒకదేశం, ఒకే ఎన్నిక అనే సిద్ధాంతం ప్రజాస్వామ్య ప్రాతిపదికకు విరుద్ధమని, అసాధ్యమని, భారత రాజ్యాంగంలో పొందుపరలేదని అన్నారు. ఈ విధానాన్ని అమలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించలేమని అన్నారు. ఈ విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడులో మొత్తం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని, జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. ప్రస్తుతం 39 మంది ఎంపిలు ఉన్నా పార్లమెంటులో తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని, ఒకవేళ ఇంకా తగ్గితే అది రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. జనగణన ఆధారంగా 2026 తర్వాత చేపట్టాల్సిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఇప్పుడు చేపట్టవద్దని కేంద్రాన్ని అభ్యర్థించింది. అనివార్య కారణాల రిత్యా, జనాభా ఆధారంగా స్థానాలు పెరిగితే.. 1971 జనాభా ఆధారంగా నిర్ణయించిన రాష్ట్ర అసెంబ్లీలు, పార్లమెంటు ఉభయ సభలలోని రాష్ట్రాల మధ్య నియోజకవర్గాలను ప్రస్తుత నిష్పత్తిలో నిర్వహించాల్సి వుంటుంది. దీంతో గత 50 ఏళ్లుగా పలు సామాజిక –ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అవలంబిస్తున్న తమిళనాడు వంటి రాష్ట్రాలపై జరిమానా పడుతుందని పేర్కొన్నారు. 'ఒకదేశం, ఒకే ఎన్నిక' విధానానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యతిరేకించింది.

భారతీయ కళలను పునరుజ్జీవింపచేసేందుకు టీటీడీ కృషి

- చైర్మన్ కరుణాకరరెడ్డి

టీ మీడియా, ఫిబ్రవరి 14, తిరుపతి : సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా భారతీయ సంప్రదాయ కళలైన సంగీతం, నృత్యం, వాద్యకళలను ప్రోత్సహించేందుకు టీటీడీ ఎంతగానో కృషి చేస్తోందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో కళావైభవం పేరిట మూడు రోజుల దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం తిరుపతి మహతి కళామందిరంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ సంగీతం, సాహిత్య కళలతోనే మానవ నాగరికత వికసించిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒత్తిడి నివారణకు సంగీతం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంగీత, నృత్య కళలను నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గడంతో ఎక్కువ మంది ఈ కళలను నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ కళలను బతికించుకునేందుకు ప్రజలు ఉపాధి కోసం కాకుండా దైనందిన జీవితంలో ప్రత్యామ్నాయంగా ఉండేలా నేర్చుకోవాలన్నారు. పురాతనమైన ఈ కళలను ప్రోత్సహించేందుకు టీటీడీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర, డోలు పాఠశాలను నిర్వహిస్తోందని చెప్పారు. పీఠాదీశ్వరి మాతా రమ్యానంద భారతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ వయొలిన్ విద్వాంసురాలు కుమారి కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ బాబాయ్ బాలకృష్ణ మామూలోడు కాదు..

-కూపీలాగిన కొద్దీ క్యూ కడుతున్న బినామీలు.

టి మీడియా, ఫిబ్రవరి 14, హైదరాబాద్ :హెచ్ ఏం డి ఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల డొంక అంతకంతకూ పెరుగుతోంది. ఏసీబీ తనిఖీల్లో నోట్ల కట్టలు.. మినీ సైజ్ జువెల్లరీ షాప్‌ను తలపించేలా నగలు.. ఖరీదైన బ్రాండెడ్ వాచెస్.. స్మార్ట్‌ఫోన్‌లు తళుక్కుమన్నాయి. ఆయన ఆస్తులు ఆదాయానికి మించి వున్నట్టు ఆరంభంలోనే తేలింది. ఇక కూపీలాగిన కొద్దీ బినామీ బాగోతాలు క్యూ కడుతున్నాయి. బంధుమిత్రులు మాత్రమే కాదు శివబాలకృష్ణ బినామీల జాబితాలో బంట్రోతు ,కారు డ్రైవర్ పేర్లు తెరపైకి వచ్చాయి. అటెండర్ హబీబ్, కారు డ్రైవర్ గోపీల పేరిట భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు గుర్తించారు ఏసీబీ అధికారులు. లంచం వ్యవహారాల్లో హబీబ్, గోపిలది కీలక పాత్ర అని దర్యాప్తులో తేలింది. డ్రైవర్ గోపికి శివ బాలకృష్ణ హెూండా సిటీ కారు గిఫ్ట్ ఇచ్చారనే ముచ్చట కూడా తెరపైకి వచ్చింది. యాదాద్రి జిల్లాలో 57 ఎకరాల భూమి శివబాలకృష్ణ బినామీల పేరుతో కొనుగోలు చేసినట్టు గుర్తించారు. ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయొద్దంటూ ఇప్పటికే యాదాద్రి జిల్లా కలెక్టర్‌కు లేఖ కూడా రాశారు ఏసీబీ అధికారులు. ఏసీబీ దర్యాప్తులో హెచ్ ఏం డి ఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ బినామీలు భరత్, భరణి, సత్యనారాయణ, శ్రీకర్‌లను విచారించేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమయ్యారు. భరత్, భరణి ఇద్దరూ శివరామకృష్ణకు మేన అల్లుళ్లు. చాలా వరకు డీల్స్‌లో కీలకంగా వ్యవహరించారు. ఎన్విస్ డిజైన్ స్టూడియో పేరుతో భరత్ ఓ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. ఆ కన్సల్టెన్సీ ద్వారానే రియల్ ఎస్టేట్ వ్యాపారులతో డీల్స్ చేసేవాడు.

మరో బినామీ ప్రమోద్ కుమార్‌కు మీనాక్షి కన్‌స్ట్రక్షన్‌లో ఉద్యోగం ఉంది. అక్కడి నుంచి లే అవుట్లకు సంబంధించిన పనులు చేయించాడు. ఇక, శివ బాలకృష్ణ ఆర్థిక లావాదేవీలన్నింటినీ సొదరుడు నవీన్ కుమార్ చూసుకునేవాడు. సకుటుంబ సమేతమన్నట్టు అవినీతి కుటీర పరిశ్రమతో పాటు ఆఫీస్ స్టాఫ్‌కూ తన అక్రమార్జనలో చోటు కల్పించాడు శివబాలకృష్ణ. ఏసీబీ విచారణలో మున్ముందు మరిన్ని బిగ్ బ్రేకింగ్స్ ఖాయమని తెలుస్తోంది. గాఢత ఆ రేంజ్‌లో ఉంది మరి. బినామీలపై ఫుల్‌గా ఫోకస్ పెట్టారు ఏసీబీ అధికారులు. ఆ ఔట్ కమ్‌తో బిగ్ షాట్స్‌ను రేపోమాపో ఫ్రేమ్‌లోకి తానూ వచ్చనే చర్చ జరుగుతోంది.

ఉక్రెయిన్ నుంచి వెనక్కి తగ్గితే..

పుతిన్‌ను అంతం చేస్తారు

- ఎల్లన్ మస్క్

టీ మీడియా, ఫిబ్రవరి 14, న్యూయార్క్: టెస్లా కంపెనీ ఓనర్ ఎల్లన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఉక్రెయిన్ యుద్ధం నుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెనక్కి తగ్గితే, అప్పుడు అతన్ని హత్య చేసినా ఆశ్చర్యంలేదన్నారు. సోమవారం ఓ ఫోరంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పుతిన్ ఓడిపోడు అని ఆయన స్పష్టం చేశారు. యుద్ధంతో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌కు మరింత సహాయాన్ని అందించాని సేనేట్‌లో బిల్లు పెట్టిన నేపథ్యంలో మస్క్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వార్‌లో పుతిన్ ఓడిపోరన్న అభిప్రాయాలను మస్క్ సమర్తించారు. ఉక్రెయిన్ గెలుస్తదని కల్పిత ప్రపంచంలో ఉండవద్దన్నారు. బిల్లుకు మద్దతు ఇవ్వడం అంటే.. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని పొడిగించడమే అవుతుందన్నారు. యుద్ధాన్ని కొనసాగించాలన్న వత్తిడి పుతిన్‌పై ఉందని, ఒకవేళ ఆయన వెనక్కి తగ్గితే, అప్పుడు ఆయన్ను హతమారుస్తారని మస్క్ తెలిపారు. 95 బిలియన్ల డాలర్ల సాయాన్ని అందించేందుకు అమెరికా సేనేట్‌లో బిల్లు పెండింగ్‌లో ఉన్నది. రెండు వైపులా మరణాలు ఆగాలని ఆశిస్తున్నట్లు మస్క్ చెప్పారు. ఒకవేళ రష్యాలో ప్రభుత్వం మారాలని భావిస్తే, అప్పుడు దానికి తగిన వ్యక్తిని ఎన్నుకోవాలని, కానీ ఆ వ్యక్తి పుతిన్ కన్నా కఠిన వ్యక్తే అయి ఉంటాడని ఆయన అన్నారు

కడెం ప్రాజెక్టుకు వెంటనే మరమ్మత్తులు నిర్వహించాలి

- ప్రసాద్ నేత

టీ మీడియా, ఫిబ్రవరి 14, జన్నారం: కడెం ప్రాజెక్టు కు వెంటనే మరమ్మత్తుల నిర్వహించాలని టిఎన్ఎమ్వీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చైర్మన్ యువ నాయకులు అన్నారు. బుధవారం రోజున కడెం ప్రాజెక్టును సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం రాకమునుపే వేసవికాలంలో కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తు పనులు పూర్తి చేసి ప్రాజెక్టుకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని ఆయకట్ట సామర్థ్యం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ రైతుల పక్షాన ఎమ్మెల్యే వెడమా బొజ్జు పటేల్ కు విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వామ్ దే నని ,వర్షాభావం వల్ల ఎగువ ప్రాంతంలో వరద ప్రభావం వల్ల జరిగే ప్రమాదాలను ముందుగానే అంచనా వేసి కడెం ప్రాజెక్టు నీటి సామర్థ్యాన్ని పెంచే దిశగా అధికారులు చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే చోరువ చూపాలని కోరారు.

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు

టీ మీడియా, ఫిబ్రవరి 14, న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం మరోసారి సమన్లు జారీ చేసింది. మద్యం పాలసీ కేసులో ఆరోసారి సమన్లు పంపింది. ఫిబ్రవరి 19న తమ కార్యాలయంలో హాజరు కావాలని అందులో పేర్కొంది. అయితే తనను అరెస్ట్ చేయడానికి చట్టవిరుద్ధ ప్రయత్నాలు జరుగుతున్నాయని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఎన్నికల్లో ప్రచారం చేయకుండా తనను నిరోధించే లక్ష్యంగా ఈడీ సమన్లు జారీ చేస్తున్నదని విమర్శించారు. ఈడీ జారీ చేసిన ఐదు సమన్లకు ఆయన స్పందించలేదు. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు ఈడీ తాజాగా ఆరోసారి సమన్లు జారీ చేసింది.కాగా, సీఎం అరవింద్ కేజ్రీవాల్ తమ సమన్లకు స్పందించకపోవడంపై ఫిబ్రవరి 3న రోస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. విచారణ జరిపిన కోర్టు, ఎవరినైనా ప్రశ్నించేందుకు సమన్లు జారీ చేసే అధికారం ఈడీకి ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఫ్రిబవరి 17న కోర్టుకు హాజరుకావాలంటూ అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది.

ట్రస్మా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవం

టీ మీడియా, ఫిబ్రవరి 14, గోదావరిఖని: ట్రస్మా రామగుండం కార్పొరేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా అదర్ సండే సమ్మారావు, ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సూర్యదేవర వెంకటేశ్వర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కోశాధికారిగా బోగ నాగరాజు, జాయింట్ సెక్రటరీగా ఎల్.రవి, కార్యవర్గ సభ్యులుగా ఎండి అబ